

# GVMC *e-Newsletter*

*A Monthly e - News letter of Greater Visakhapatnam Municipal Corporation*
*- February 2017*

**స్వచ్ఛత యాప్ డౌన్‌లోడ్ చేయండి-స్వచ్ఛ విశాఖకు తోడ్పడండి**
**కమిషనర్ హరినారాయణన్**

స్వచ్ఛ భారత్ మిషన్ స్వచ్ఛ సర్వేక్షణ్ 2017 స్వచ్ఛత ర్యాంకులో ఉత్తమ ర్యాంక్ సాధించేందుకు విశాఖ ప్రజలు సహకరించాలని జీవీఎంసీ కమిషనర్ ఎం.హరినారాయణన్ కోరారు. 2016లో విశాఖ నగరం 75 నగరాలతో పోటీపడి 5వ స్థానం పొందినట్లు గుర్తు చేసారు. 2017లో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో దేశంలోని 500 నగరాలతో పోటీపడుతున్నందున విశాఖను స్వచ్ఛ నగరంగా రూపొందించేందుకు స్వచ్ఛత యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. ప్రజలు వారియొక్క స్మార్ట్ ఫోన్ నుండి స్వచ్ఛత యాప్ ఎంఓయూడి జనాగ్రహను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేయాలని తెలిపారు. మొబైల్ నెంబరు రిజిస్టర్ చేసిన అనంతరం స్వచ్ఛతపై ఫిర్యాదును ఫొటో తీయడం ద్వారా నయోదు చేయాలన్నారు. ఫిర్యాదు అందింన 24 గంటలలో ఆ సమస్య పరిష్కారం చేయబడుతుందని వివరించారు.

**రహదారులు, డ్రెయిన్ల ఏర్పాటు, మరమ్మతుకు చర్యలు**
**కమిషనర్ హరినారాయణన్**
**-గెడ్డలు, మేజర్ డ్రెయిన్లను శుభ్రపరచండి**
**-ఇంటింటి నుండి చెత్త సేకరణ-విభజనపై దృష్టి**
**-స్వచ్ఛ సర్వేక్షణ్ యాప్-1969 నెంబర్‌కు డయల్ చేయండి**
**-తారకరామ నగర్, ఇందిరానగర్, లక్ష్మివానిపాలెం,**
**సంపత్‌నగర్, సుబ్బరాజునగర్‌లలోపర్యటన**
**-సమస్యల పరిష్కారానికి సత్వర చర్యలు**

## రెసిడెన్షియల్ వెల్ఫేర్, ఫ్లాట్ ఓనర్స్ సంక్షేమ సంఘాలు
## స్వచ్ఛ భారత్ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలి

- కమిషనర్ హరినారాయణన్

జివియంసి పరిధిలోని రెసిడెన్షియల్ వెల్ఫేర్, ఫ్లాట్ ఓనర్స్ సంక్షేమ సంఘాలు స్వచ్ఛ భారత్, స్వచ్ఛ విశాఖ కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని కమిషనర్ హరినారాయణన్ పిలుపునిచ్చారు. గాజువాక జోన్ 59వ వార్డు తోకాడ గ్రామంలో సమెక్య అపార్ట్‌మెంట్ ఫ్లాట్ ఓనర్స్ సంక్షేమ సంఘం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి బుధవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఫ్లాట్స్, పరిసరాలను కమిషనర్ పరిశీలించి ఎంతో పరిశుభ్రంగా, పర్యావరణ హితంగా నిర్మించుకొన్నందులకు సంఘ సభ్యులను అభినందించారు. స్వచ్ఛ భారత్, స్వచ్ఛ విశాఖ కార్యక్రమాలతో బాటు అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములైతే ఉత్తమ ఫలితాలు పొందవచ్చునని అభిలషించారు. కార్యక్రమానికి సమెక్య అపార్ట్‌మెంట్స్ కార్యదర్శి యం.వి.రమణ స్వాగతం పలుకగా వెంకటేశ్వరరావు వందన సమర్పణ గావించారు. తొలుత రూ.3 లక్షలతో ఏర్పాటు చేసుకొన్న 39 సి.సి కెమెరాలను కమిషనర్ ప్రారంభించారు.

కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బి.వి.రమణ, సి.ఐ.టి.యు ప్రతినిధి సుబ్బారావు, స్టైమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి తిరుపతిరావు, రామారావు, పి.మత్స్యరాజు, క్రిష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. స్దానిక సమ్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం సమర్పించారు.





***Commissioner Sri HariNarayanan interacting with students at Govt. High School Malkapuram.***

## ఏలేరు కెనాల్ పనుల పర్యవేక్షణకు జివియంసి ఇంజనీర్లు

- విస్కో సియండి అండ్
జివియంసి కమిషనర్ హరినారాయణన్

ఏలేరు కెనాల్ పనులను మార్చి 1 నుండి 31వ తేది వరకు పర్యవేక్షించడానికి జివియంసి ఇంజనీరింగ్ స్టాఫ్‌ను డెప్యూట్ చేసినట్లు విస్కో సియండి మరియు జివియంసి కమిషనర్ హరినారాయణన్ ఉత్తర్వులు జారీచేశారు. పరిపాలనాపరమైన అంశాల దృష్ట్యా 9 మంది ఇంజనీరింగ్ అధికారులు యస్.ఇ వాటర్ సప్లయ్ మేనేజ్‌మెంట్ వారికి రిపోర్ట్ చేయాలని పేర్కొన్నారు. చీఫ్‌ఇంజనీర్, పర్యవేక్షక ఇంజనీర్‌లు సంయుక్తంగా ఇంజనీర్లకు పనులను కేటాయిస్తారని వెల్లడించారు. డిప్యూట్ చేసిన ఇంజనీరింగ్ అధికారులు నిర్వర్తించే పనులను సంబంధిత కార్యనిర్వాహక ఇంజనీర్లు తగిన ఏర్పాట్లు చేసుకొని నిర్వర్తించుకోవాలని ఉత్తర్వులలో పేర్కొన్నారు. డెప్యూటేషన్ పై విధులు నిర్వర్తించాల్సిన అధికారులు - డిప్యూటి కార్యనిర్వాహక ఇంజనీర్ కె.దిలీప్, ఏ.ఇలు డి.శ్రీహరి, ఇ.ఈశ్వరరావు, యస్.రవికుమార్, కె.జి రాజశేఖర్, యం.వెంకటరావులు ఉన్నారు. అదేవిధంగా జి.ఇ.ఏ.లు కల్లూరి అప్పారావు, బూరాడ శివబాబు, పి.శ్రీధర్‌కుమార్‌లు డెప్యూటేషన్‌పై విధులు నిర్వర్తించాలని ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

## ఏలేరు కెనాల్ మూసివేత సమయంలో పర్యవేక్షణ అధికారులుగా డెప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు

- చీఫ్ ఇంజనీర్ బి.జయరామిరెడ్డి

ఏలేరు కెనాల్ పనులు నిర్వహణ సమయంలో మార్చి 1 నుండి 31వ తేది వరకు డెప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు డి.శ్రీనివాస్, డి.మురళీకృష్ణ, కె.దిలీప్‌లను పరిపాలనాపరమైన అంశాల దృష్ట్యా పనులను కేటాయించినట్లు జివియంసి చీఫ్ ఇంజనీర్ డా.బి.జయరామిరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కాతేరు పంపింగ్ స్టేషన్ రీచ్-1 -0.00 నుండి 48.00 కి.మీవరకు డి.ఇ.ఇ డి.శ్రీనివాస్‌తో బాటు ఏ.ఇలు యం.నానాజి, కె.అప్పారావు, బి.శివబాబులు విధులు నిర్వర్తిస్తారు. రెండవ రీచ్ 48.00 కి.మీ నుండి 99 కి.మీ వరకు డి.ఇ.ఇ డి.మురళీకృష్ణ, ఏ.ఇలు ఇ.ఈశ్వరరావు, యస్.రవి కుమార్, కె.జి.రాజశేఖర్‌లు కు కేటాయించారు. మూడవ రీచ్ 99.00 కి.మీ నుండి 113.30 కి.మీ, లింక్ కెనాల్, వాటర్ సప్లయ్ కెనాల్ లను డి.ఇ కె.దిలీప్, ఏ.ఇలు డి.శ్రీహరి, యం.వెంకటరావు, పి.సిద్దార్థకుమార్‌లు నిర్వహించాలని పేర్కొన్నారు. కావున వారికి కేటాయించిన విధులకు హాజరు కావాలని ఆ ఉత్తర్వులలో పేర్కొన్నారు.

# డ్రెయిన్లలో పూడిక తొలగించండి

– కమిషనర్ హరినారాయణన్

- కాలువలను పరిశుభ్రంగా ఉంచండి
- పాడైన రోడ్లకు మరమ్మతులు, ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలి
- ప్రతి షాపు వద్ద డస్ట్‌బిన్ తప్పనిసరి
- గెడ్డ, కాలువలలో చెత్తలు వేయకుండా చూడండి
- యుజిడి లేని చోట్ల యుజిడి పనులు
- 36వ వార్డు దుర్గానగర్, గౌరీనగర్, జాషువానగర్, ఆర్.పి.పేటల్లో పర్యటన
- మరుగుదొడ్లను మెరుగ్గా నిర్వహించాలి

అన్ని డ్రెయిన్లలో పూడిక తొలగించాలని జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ ఆదేశించారు. పర్యటనలో భాగంగా 36వ వార్డు దుర్గా నగర్, గౌరీనగర్, జాషువానగర్, ఆర్.పి.పేటల్లో బుధవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా కాలువలను పరిశుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. పాడైన రోడ్లకు మరమ్మతులు, నూతన ఏర్పాటుకు ప్రతిపాదను రూపొందించాలని ఆదేశించారు. ప్రతి షాపు వద్ద డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకొనేలా చూడాలని పేర్కొన్నారు. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గెడ్డలు, కాలువలలో చెత్తను వేయరాదని హితవు పలికారు. యుజిడి లేని చోట్ల ఏర్పాటు చేయడానికి ప్రతిపాదనలు రూపొందించాలని సూచించారు. ప్రజా మరుగుదొడ్లను పరిశీలించి మరింత మెరుగుపరచాలని పేర్కొన్నారు. పర్యటనలో జోనల్ కమిషనర్ రమణమూర్తి, ఎస్.ఇ.రామ్మోహన్, వి.ఆర్.కె.రాజు, ఇ.ఇ. సుధాకర్, డి.ఇ. దిలీప్, ఎ.ఎం.ఓ.హెచ్ డా॥ మురళీమోహన్, ఎసిపి రాజేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

## స్మశానవాటికను పరిశుభ్రంగా నిర్వహించండి

- కమిషనర్ హరినారాయణన్

- ఒకటవ జోన్ రెండవ వార్డులో విస్తృత పర్యటన
- డ్రెయిన్లు, కల్వర్టులు పునరుద్ధరించండి
- అన్ని గృహాలకు యుజిడి కనెక్షన్లు తప్పనిసరి
- ఓడిఎఫ్ రహితంగా వార్డును నిర్వహించండి
- రోడ్లు మార్జిన్లను సక్రమంగా రూపొందించండి
- ఆరిలోవ, ముస్తఫా కాలనీ, పార్వతినగర్, సూర్యతేజనగర్ లలో పర్యటన

జోన్- 1 విశాఖపట్నం 2వ వార్డు లోని స్మశాన వాటికను పరిశుభ్రమగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. క్షేత్ర పర్యటనలో భాగంగా సోమవారం జోన్-1 రెండవ వార్డులో ఆయన పర్యటించి పలు సూచనలు చేశారు. డ్రెయిన్లు, కాలువలు పునరుద్ధరించి మురుగు ప్రవహించేలా పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. అన్ని గృహాలకు యుజిడి కనెక్షన్లు తప్పనిసరి చేయాలని ఆదేశించారు. స్మశాన వాటిక, పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేస్తూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలనిపేర్కొన్నారు. స్వచ్ఛత కోసం నగరాన్ని ఓడిఎఫ్ రహితంగా వార్డును తీర్చిదిద్దాలని ఆదేశించారు. రోడ్లను వేసినపుడు రోడ్ల మార్జిన్‌లను సక్రమంగా రూపొందించాలని సూచించారు.ఆరిలోవ సెక్టర్-2, ముస్తఫా కాలనీ, పార్వతినగర్, దుర్గానగర్, సూర్యతేజనగర్‌లలో పర్యటించారు.

ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ సత్యవేణి, ఇ.ఇ రామమూర్తి, ఏ.యం.ఓ.హెచ్. వెంకటరమణ, ఏసిపి సంజీవకుమార్, ఏసిఆర్ లక్ష్మి, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీచ్ ప్రాంతాలను పరిశుభ్రం చేయండి

- కమిషనర్ హరినారాయణన్

విశాఖ బీచ్ ప్రాంతాలను పరిశుభ్రం చేయాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా ఆర్.కె.బీచ్ ను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా బీచ్ ప్రాంతాలలో సందర్శకుల తాకిడి అధికంగా ఉన్నందున పరిసరాలను పరిశుభ్రం చేయాలని ఆదేశించారు. ఆర్.కె.బీచ్, సాగర్‌నగర్, తెన్నేటిపార్కు, అప్పికొండ ప్రాంతాలను మరింత పరిశుభ్రం చేసి పూర్వస్థితికి తీసుకురావాలని అభిలషించారు. ఈ సందర్భంగా జోన్-5, జోన్-1, జోన్-2, జోన్-3 జోనల్ కమిషనర్లు, ఏ.యం.ఓ.హెచ్‌లతో సెట్‌లో సూచనలు చేశారు. పర్యటనలో జోన్-2 కమిషనర్ పి.నల్లనయ్య, జోన్-3 కమిషనర్ వి.చక్రధరరావు, ఏ.యం.ఓ.హెచ్ డా.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



**Commissioner Sri Hari Narayanan visiting the R.K Beach and supervising the sanitation.**

**ట్రేడ్ లైసెన్స్ ఫీజును సక్రమంగా వసూలు చేయండి**
**కమిషనర్ హరినారాయణన్**

**-రహదారులపై గుంతలు, ప్యాచ్ వర్క్‌లు లేకుండా చూడండి**
**-అనుమతులు, సెట్‌బ్యాక్ వేసి భవనాల నిర్మాణాలను అడ్డుకోవాలి**
**-యుజిడి లైనప్పులేనిచోట తక్షణం ఏర్పాటు**
**-రేసపువానిపాలెం నీటి సరఫరా పంపు హౌసం తనిఖీ**
**-న్యూ రేసపువానిపాలెం, శివానందపురం, రేసపువానిపాలెంలో పర్యటన**
**-పారిశుధ్యం అధ్వాన్నంగా నిర్వహిస్తున్న బార్‌కు 10వేల జరిమానా**

జీవీఎంసీ ఆదాయం పెంపొందించే ట్రేడ్ లైసెన్స్ ఫీజును సక్రమంగా వసూలు చేయాలని కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటన సందర్భంగా న్యూ రేసపువానిపాలెం, శివానందపురం, రేసపువానిపాలెం, పిఠాపురం కాలనీలను సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్పెన్సర్స్ కూడలిలో రహదారిపై గుంతలు, ప్యాచ్‌లు వుండడంతో వాటిని మరమ్మత్తు చేసి గుంతలు, ప్యాచ్‌లు లేకుండా చూడాలని ఆదేశించారు. రేసపువానిపాలెంలో సెట్‌బ్యాక్ లేకుండా మూడంతస్తుల భవనాన్ని నిర్మిస్తుండడాన్ని అభ్యంతరం వ్యక్తం చేసారు. అదే విధంగా యుజిడి పైపులైన్ నెట్‌వర్క్ పూర్తిచేయకపోవడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేసారు. భవన నిర్మాణ అనుమతులు, సెట్‌బ్యాక్‌లు లేకుండా భవనాలు నిర్మిస్తే వాటిని ఆపుచేయాలన్నారు. యుజిడి నెటంవర్క్ లేనిచోట యుజిడి పైపులైన్లు వేయాలని చెప్పారు.



## <u>విశ్రాంత జీవితం సంతోషంగా, ఆరోగ్యంగా  కొనసాగాలి</u>

- అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి

జివిఎంసికి చెందిన పి.పైడిచిట్టి, మజ్దూర్, వై.అప్పారావు, పి.హెచ్ వర్కర్, డి.రామారావు, ఎల్.వి డ్రైవర్, ఎస్.ఎమ్ జెరొమ్, పిట్టర్ , ఎమ్.రామక్రిష్ణ టాక్స్ కలెక్టర్, పి.ప్రమీల ఆఫీస్ సబార్డినేట్ లు  పదవీ విరమణ సందర్భంగా అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం ఘనంగా సన్మానించారు.  ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతో క్రమశిక్షణతో చెప్పిన పనిని సకాలంలో నిర్వహించే వారని, విధి నిర్వహణలో అందరి మన్ననలు పొందారని ప్రశంసించారు. జివియంసి యూనియన్ సెక్రటరి పద్మనాభరాజు  కార్యక్రమానికి స్వాగతం పలుకుతూ రిటైర్ అయినవారి గురించి సభకు పరిచయం చేశారు.  ఈ సందర్భంగా పదవి విరమణ గావించిన వారి సేవలను కొనియాడారు.  జెమ్స్ సెక్రటర్ ఎ. అప్పలరాజు, అదనపు ప్రధాన కార్యదర్శి గొండు సీతారాం తదితరులు ప్రసంగించారు.

Please Send Us Your Valuable Feedback to itadmn.gvmc@gov.in